బాధితుడికి మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శ

చంద్రశేఖర్‌రావును పరామర్శిస్తున్న సండ్ర

పెనుబల్లి, ఫిబ్రవరి 12: ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తిని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. మండలంలోని వీఎం బంజరలో నివాసముంటున్న నర్వనేని చంద్రశేఖర్‌రావు ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకొని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర బుధవారం వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో కోలుకోవాలని, ఆరోగ్యం కాపాడుకున్న తర్వాతనే ఇతర పనులు చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు కనకగాల వెంకట్రావు, చెక్కిలాల మోహన్‌రావు, టీవీ రామారావు, కొప్పుల గోవిందరావు, యలమర్తి శ్రీనివాసరావు, కొత్తగుండ్ల అప్పారావు, పామర్తి శ్రీను, కోమటి ప్రసాద్, మరకాల వెంకి, వంగా గిరిజాపతి, చిన్నపండు, మల్లెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'రైతుభరోసా సాయం పూర్తిస్థాయిలో జమకాలేదు'

సమావేశంలో మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా టౌన్, ఫిబ్రవరి 12: ఎకరం, రెండు ఎకరాల్లోపున్న సాగు భూములకు రైతుభరోసా విడుదల పూర్తి చేశామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో రైతుల్లో గందరగోళం నెలకొందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బుధవారం వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు ఎకరాల్లోపు సాగు భూములకు కూడా పూర్తిస్థాయిలో రైతు భరోసా జమ కాలేదని అన్నారు. ఎలాంటి మినహాయింపు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కొణిదెన కోటేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు, చిత్తారు లక్ష్మణ్, గుమ్మా మురళి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపుల ఆందోళన తప్పదు: ఆర్జేసీ

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం, ఫిబ్రవరి 12: బీసీ కులగణనలో మున్నూరు కాపులను 18 శాతం నుంచి 8 శాతానికి తగ్గించడంతో ఆందోళన బాట పట్టనున్నారు. ఈ మేరకు బుధవారం మున్నూరుకాపు వసతిగృహంలో నిర్వహించిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య సూచనల మేరకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. 14వ తేదీన అన్నివర్గాలతో కలిసి కలెక్టర్‌కు, 17న ముదిగొండ తహసీల్దార్‌కు వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించారు. మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకుడు గుండాల కృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపుల రిజర్వేషన్‌ను తగ్గించడం తగదన్నారు. ఈ విషయమై జరిగే ఆందోళనలో బీసీ కులాలు కలిసిరావాలని కోరారు. కార్యక్రమంలో పొదిల రవికుమార్, కొత్తా సీతారాములు, నరాల నరేష్, మేకల శ్రీనివాస్, మేకల నాగేందర్, జంగిలి రమణ, సత్యాల మధు, మూలగుండ్ల శ్రీహరి, పసుపులేటి నాసరయ్య, పసుపులేటి వెంకట్, రాపర్తి రాజా, జీవీవీ నరసింహారావు, మాటేటి కిరణ్, పసుపులేటి శ్రీను, పగడాల నరేందర్, తిరుమలశెట్టి జయప్రకాష్, బొమ్మిశెట్టి రమేశ్, మాటేటి రవి పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

డైరీని ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

ఖమ్మం, ఫిబ్రవరి 12: ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ 2025 క్యాలెండర్, డైరీని కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎమ్ హుస్సేనీ ముజీబ్ బుధవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రతి ఉద్యోగికి డైరీ చేరేవిధంగా చూడాలని జగదీశ్వర్ సూచించారు. కార్యక్రమంలో కేంద్ర సంఘం కోశాధికారి రామినేని శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అమరనేని రామారావు, కంచర్ల భార్గవ్ చైతన్య పాల్గొన్నారు.

వెంకట్రావమ్మకు బీఆర్ఎస్ నేతల నివాళి

భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

మధిర, ఫిబ్రవరి 12: మధిర మున్సిపాలిటీ 1వ వార్డు జిలుగుమాడులో వీరంశెట్టి గురవయ్య, కాళేశ్వరరావు మాతృమూర్తి వెంకటావమ్మ బుధవారం మృతిచెందారు. ఆమె భౌతికకాయాన్ని బీఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కొత్తారి రాఘవరావు తదితరులు సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకట్రావమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలయజేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

అమ్మకం

★శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సత్తుపల్లి బ్రాంచి వారి ఈ క్రింది వాహనములు అమ్మకమునకు కలవు. AP16TS -4637 TATA LPT 3718 -2018, AP16TA -8566 EICHER 35.31 -2012, AP16TS -6559 TATA LPT 3718 -2018, TS28TA -1976 M/M 475 DI -2017, TS04FG0764 SWARAJ 834 XM -2019, సంప్ర : 9666382345. గమనిక : ప్రకటన తేదీ నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును.
KMM

GOLD FINANCE

★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

WANTED

★ ప్రముఖ రియల్ ఎస్టేట్స్ ఆఫీసు, ఖమ్మం నందు అనుభవం కలిగిన డ్రైవర్స్, కారు డ్రైవర్‌గా పని చేయుటకు కావలెను. సంప్రదించవలసిన నెంబర్లు : 9985953170, 9640231009
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను..
పారదర్శకంగా నిర్వహించాలి

ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో డీఆర్‌వో పద్మశ్రీ

మాట్లాడుతున్న డీఆర్‌వో పద్మశ్రీ, శిక్షణలో పాల్గొన్న ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు

ఖమ్మం, ఫిబ్రవరి 12: జిల్లాలో ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ అన్నారు. ఈ నెల 27వ తేదీన పోలింగ్ జరుగనున్న సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలను ఎక్కడా తేలికగా తీసుకోకుండా పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో 4,089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వీరి కోసం 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఫిబ్రవరి 13న ముగుస్తుందని తెలిపారు. మాస్టర్ ట్రైనర్‌లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా ఉపాధికల్పన అధికారి మాధవి పోలింగ్ నిర్వహణపై సిబ్బందికి క్షుణంగా వివరించారు. ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగ పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డీటీ అన్సారీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇసుక రవాణా నియంత్రణకు చెక్‌పోస్టులు: సీపీ

మాట్లాడుతున్న సీపీ దత్

మధిర, ఫిబ్రవరి 12: ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు రాష్ట్ర, జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సీపీ సునీల్‌దత్ తెలిపారు. మైనింగ్ అధికారులతో కలిసి నియంత్రణ పర్యవేక్షణకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. దీనిలో భాగంగానే మధిర నియోజకవర్గంలోని మధిర ఆత్కూరు క్రాస్ రోడ్డు వద్ద, తెలంగాణ – ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన బోనకల్లు వద్ద, ముదిగొండ మండలం వల్లభి వద్ద, సత్తుపల్లి, వైరాల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అక్రమ ఇసుక రవాణా నియంత్రణ కోసం అదనపు డీసీపీలు నరేశ్‌కుమార్, ప్రసాద్‌రావు, మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సాయినాథ్, భూగర్భజల శాఖ అసిస్టెంట్ అధికారి రమేశ్, ఇతర అధికారులతో కలిసి ఖమ్మంలోని తన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో సీపీ మాట్లాడారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నియంత్రించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆంధ్రా – తెలంగాణ సరిహద్దు ప్రాంతాలైన ముదిగొండ – వల్లభి, బోనకల్లు – వత్సవాయి, మధిర టౌన్ – ఆత్కూరు క్రాస్‌రోడ్డు సెంటర్ చెక్‌పోస్టుల్లో మైనింగ్ సిబ్బందితోపాటు పోలీస్ సిబ్బంది కూడా మూడు షిఫ్టుల్లో 24 గంటలు విధులు నిర్వహిస్తారని తెలిపారు.

'టెన్త్' ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ షురూ

పాఠశాలలో టెన్త్ అంతర్గత మార్కుల మూల్యాంకనను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

ఖమ్మం అర్బన్/ సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 12: జిల్లాలో అన్ని యాజమాన్యాల పరిధిలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. డీసీఈబీ ఆధ్వర్యంలో 57 బృందాలను నియమించారు. ఒక్కో బృందంలో ప్రధానోపాధ్యాయుడు, ముగ్గురు సబ్జెక్ట్ నిపుణులు ఉన్నారు. బుధవారం జిల్లాలో 94 స్కూల్స్‌లో ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ పూర్తయింది. విద్యార్థుల రికార్డులు, సమాధాన పత్రాలను పరిశీలించారు. వెరిఫికేషన్ పూర్తిచేసిన వివరాలను డీఈవో సోమశేఖర శర్మ, డీసీఈబీ సెక్రటరీ నారాయణకు అందజేశారు. తనిఖీ బృందాలకు ప్రైవేట్ స్కూల్స్, కేజీబీవీలు, రెసిడెన్షియల్ స్కూల్స్ మధ్యాహ్నం ఆతిథ్యం కల్పించాయి.

అంతర్గత పరీక్షల ముల్యాంకన పరిశీలన

పదోతరగతి అంతర్గత పరీక్షల ముల్యాంకన పరిశీలన బృందం సభ్యులు సత్తుపల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బుధవారం పరిశీలించారు. మొత్తం 5 బృందాల సభ్యులు వివిధ పాఠశాలలను సందర్శించారు. మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేశ్వరరావు నేతృత్వంలో ఈ పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూపెడలో మిర్చి బస్తాల చోరీ

మిర్చి బస్తాల చోరీ జరిగిన ఆటో

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 12: మండలంలోని జూపెడ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున రైతుల మిర్చి బస్తాలు చోరీ అయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని జూపెడకు చెందిన రైతులు గుగులోత్ బాసు, దోనేపల్లి వెంకన్న.. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు మంగళవారం రాత్రి మిర్చి బస్తాలను తాళ్లతో ఆటోకి కట్టి ఇంటి ఎదుట నిలిపారు. తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఆ తాళ్లు కోసి నాలుగు మిర్చి బస్తాలను అపహరించుకొని వెళ్లారు. చోరీకి గురైన ఆ నాలుగు మిర్చి బస్తాల విలువ రూ.30 వేలు ఉంటుంది. బాధిత రైతుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలి'

ఖమ్మం అర్బన్/ కమాన్‌బజార్, ఫిబ్రవరి 12: రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని సీపీఐఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం విడ్డూరమన్నారు.

'బొమ్మ' విద్యార్థులకు ర్యాంకులు

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 12: ఖమ్మం నగరంలోని బొమ్మ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు బీటెక్ ద్వితీయ సంవత్సరం ఫస్ట్ సెమిస్టర్ ఫలితాల్లో సత్తా చాటినట్లు చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు తెలిపారు. కళాశాలకు చెందిన గౌరి 89 శాతం, సంగీత 88, రచన 83, అఖిల 83, శ్రావణి 82, సౌజన్య 82, హారిక 81 శాతంతో రాణించారు. విద్యార్థులను వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్, ప్రిన్సిపాల్ భిక్షపతి, డీన్ కిరణ్‌జ్యోతి, హెచ్‌వోడీ వరప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు'

మాట్లాడుతున్న రుత్విక్

మధిర, ఫిబ్రవరి 12: శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మధిర పట్టణ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన ట్రైనీ ఐపీఎస్ అధికారి రుత్విక్‌సాయి స్పష్టం చేశారు. శిక్షణ కాలంలో భాగంగా మూడు నెలలపాటు మధిర ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. శాంతి భద్రతలను అదుపులో ఉంచుతానని అన్నారు. అలాగే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిసలు కావొద్దని సూచించారు. ట్రిపుల్ రైడింగ్‌పై చట్టపరంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. గంజాయి అమ్మినా, కొన్నా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

జేఈఈ ఫలితాల్లో 'న్యూలిటిల్ ఫ్లవర్స్' విజయదుందుంభి

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్య బాధ్యులు

వైరా టౌన్, ఫిబ్రవరి12: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో న్యూలిటిల్ ఫ్లవర్ ఫౌండేషన్ విద్యార్థులు విజయదుందుంభి మోగించారు. 36 మంది జేఈఈ మెయిన్స్ రాయగా 19 మంది క్వాలిఫై అయి జేఈఈ అడ్వాన్స్ రాయడానికి అర్హత సాధించారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ విద్యార్థులను అభినందించారు.

ప్రజలకు సౌకర్యంగా ఉండాలి

బస్టాండ్ పరిశీలనలో వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా టౌన్, ఫిబ్రవరి 12: వైరా నియోజకవర్గ కేంద్రమైన వైరాలో బస్టాండ్‌ను ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ బుధవారం పరిశీలించారు. ఇటీవల ఆర్టీసీ అధికారులు వైరా బస్టాండ్‌కు ఉన్న తూర్పు రెండు గేట్లు మూసివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నాలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ బుధవారం బస్టాండ్‌ని పరిశీలించి ఆర్‌టీసీ ఆర్ ఎంతో మాట్లాడి మూసివేసిన దారులు తీసివేయాలని ప్రజలకు, ప్రయాణీకులకు, వాహనదారులకు బస్టాండ్ సౌకర్యంగా ఉండాలని ఆయన సూచించారు.

'బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్'

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా నియోజకవర్గస్థాయి బంజారా నాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. సెలవు దినంగా ప్రకటించి వేడుకలకు ప్రభుత్వం నిధులు కేటాయించడం చాలా సంతోషకరమని అన్నారు.

భద్రాచలం మార్కెట్ కమిటీ కార్యదర్శి సస్పెన్షన్

భద్రాచలం, ఫిబ్రవరి 12: భద్రాచలం మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎన్.శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందనరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అశ్వాపురం మండలం నెల్లిపాక బంజరలోని సీసీఐ కొనుగోలు కేంద్రంలో నకిలీ టీఆర్ (తాత్కాలిక రిజిస్ట్రేషన్)ల పేరుతో నిధులను స్వాహా చేసినట్లు విజిలెన్స్ విచారణలో తేలడంతో సస్పెన్షన్ వేటు పడింది. శ్రీనివాస్ స్థానంలో కొత్తగూడెం మార్కెటింగ్ డైరెక్టర్ నాగేందర్‌ను భద్రాచలం ఏఎంసీ ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమించారు.

పంచాయతీ ఎన్నికల సిబ్బందికి శిక్షణ

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): పంచాయతీ ఎన్నికల సిబ్బందికి పాత కొత్తగూడెంలోని ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో గురువారం శిక్షణ ఉంటుందని డీపీవో చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ఓలు 174 మందికి, ఏఆర్ఓలు 176 మందికి, ఎంఓటీలు 46 మందికి మాస్టర్ ట్రైనీలు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఉదయం 10.00 గంటలకు శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు.

బంగారు గొలుసులు లాక్కుపోయిన దొంగలు

బాధితురాలిని విచారిస్తున్న ఎస్సై వెంకటేశ్

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 12: మండలంలోని నారాయణపురం సమీపంలో మహిళ మెడలో బంగారు గొలుసులు దొంగలు లాక్కొనిపోయిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎర్రుపాలెం ఎస్సై పీ.వెంకటేశ్ కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా మైలవరం గ్రామానికి చెందిన జొన్నిబోయిన వెంకటరమణ అనే మహిళ తన గ్రామం నుంచి జమలాపురం దేవస్థానానికి బుధవారం ఉదయం పాదయాత్రగా వెళ్తోంది. ఈ క్రమంలో నారాయణపురం సమీపంలో ఓ వ్యక్తి, ఓ మహిళ పల్సర్ బైక్‌పై వచ్చారు. వెంకటరమణ మెడ నుంచి 68 గ్రాములున్న రెండు బంగారు గొలుసులు లాక్కొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

'టీకాల పనివిధానం గురించి లబ్ధిదారులకు వివరించాలి'

పీహెచ్‌సీలో వ్యాక్సిన్లు పరిశీలిస్తున్న అధికారి

బోనకల్లు, ఫిబ్రవరి 12: టీకాలు ఏవిధంగా పనిచేస్తాయో అనే అంశాల గురించి లబ్ధిదారులకు తెలియజేయాలని డిస్ట్రిక్ట్ వ్యాక్సిన్ లాజిస్టిక్ మేనేజర్ (డీవీఎల్ఎం) రమణ సూచించారు. బోనకల్లు మండలంలో బుధవారం పర్యటించిన ఆయన.. బోనకల్లు పీహెచ్‌సీలో జరుగుతున్న టీకాల కార్యక్రమం (రొటీన్ ఇమ్యునైజేషన్)ను తనిఖీ చేశారు. అదేవిధంగా ముష్టికుంట్ల సబ్‌సెంటర్‌లోని ఇమ్యూనైజేషన్ కార్యక్రమాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేషనల్ హెల్త్ ప్రోగ్రాంకు సంబంధించి ప్రతి రికార్డునూ అప్‌డేట్ చేయాలని సూచించారు. టీకాల కోసం వచ్చే లబ్ధిదారులతో ఏఎన్ఎంలు మాట్లాడాలని, వ్యాక్సిన్లు ఎలా పనిచేస్తాయో అనే విషయం గురించి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. డాక్టర్ స్రవంతి, ఇన్‌చార్జి సీహెచ్‌వో దానయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి: స్రవంతి

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 12: విద్యార్థులందరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి స్రవంతి సూచించారు. అదే సమయంలో జంక్ ఫుడ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని అన్నారు. ఎర్రుపాలెంలో మండలంలో బుధవారం పర్యటించిన ఆమె.. భీమవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పరిశుభ్రత, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ వంటి అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు బెస్ట్ ఇన్నోవేషన్ అవార్డు

అవార్డు అందుకుంటున్న కళాశాల బాధ్యులు

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 12: మండలంలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు బెస్ట్ ఇన్నోవేషన్ అవార్డు లభించింది. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన 32వ 'హైసా–2025'లో భాగంగా జరిగిన నేషనల్ సమ్మిట్‌లో తమ కళాశాలకు ఈ అవార్డును ప్రకటించినట్లు కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నుంచి తమ కళాశాల డీన్ సుదర్శన్, ట్రైనింగ్ ఆఫీసర్ రాజేశ్‌లు ఈ అవార్డు అందుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు శ్రీవిద్య, సాయిగీతిక మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మైక్రో చిప్ టెక్నాలజీ, రోబోటిక్స్, డేటా సైన్స్ వంటి అంశాలపై తమ కళాశాల విద్యార్థులు చేసిన ఇన్నోవేషన్‌కు ఈ అవార్డు దక్కినట్లు వివరించారు.

'లక్ష్య సాధనకు విద్యార్థులు నిరంతరం శ్రమించాలి'

పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

బోనకల్లు, ఫిబ్రవరి 12: లక్ష్య సాధన కోసం విద్యార్థులు నిరంతరం శ్రమించాలని ఎస్సీ అభివృద్ధి శాఖ రిటైర్డ్ అధికారి రావూరి రాజు సూచించారు. మండలంలోని గోవిందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతుల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం, టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవలంబించాల్సిన పద్ధతుల గురించి మోటివేషనల్ స్పీకర్లు కోట కిశోర్, పంజి జైపాల్ అవగాహన కల్పించారు. అనంతరం టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందించారు. హెచ్ఎం కందళ ప్రభావతి, ఉపాధ్యాయులు ఎర్రమాల బాలస్వామి, రమాదేవి, రమణమ్మ పాల్గొన్నారు.

27 నుంచి కరుణగిరి పుణ్యక్షేత్ర ఉత్సవాలు: బిషప్

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వివిధ చర్చిల ఫాదర్లు

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 12: ఈ నెల 27 నుంచి మార్చి 2వ తేదీ వరకూ కరుణగిరి పుణ్యక్షేత్ర ఉత్సవాలు జరుగుతాయని ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాశ్ అన్నారు. మండలంలోని కరుణగిరి చర్చి ఆవరణలో కరుణగిరి డైరెక్టర్ మాథ్యూ ఫాదర్ వరప్రసాద్ అధ్యక్షతన వివిధ చర్చిల ఫాదర్లతో బుధవారం జరిగిన కరుణగిరి పుణ్యక్షేత్ర ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు రాబోతున్నట్లు చెప్పారు. అనంతరం ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

'ఈ-కుబేర్' పెండింగ్‌లో బిల్లులు చెల్లించాలి: నర్సిరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

ఎర్రుపాలెం/ మధిర, ఫిబ్రవరి 12: 'ఈ–కుబేర్'లోని అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే ఉపాధ్యాయులకు చెల్లించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎర్రుపాలెం, మధిర మండలా